క్లుప్తంగా

పార్వతీపురంలో చిరుజల్లులు

పార్వతీపురం: స్థానిక పట్టణంలో శనివారం సాయంత్రం చిరుజల్లులు కురిశాయి. ఒక్కసారిగా వాతావరణం చల్లబడి, వర్షపు చినుకులు రాలడంతో వేసవి ఉక్కపోత నుంచి జనాలకు కాస్త ఉపశమనం లభించింది. ఇదిలా ఉండగా, ఈ చినుకులు నువ్వు, జీడిమామిడి పంటకు ఉపకరిస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పక్కాగా సోషల్ ఆడిట్



గుచ్చిమిలో ఆడిట్ నిర్వహిస్తున్న డీఆర్‌పీలు హరి, సతీష్

సీతానగరం: మండలంలోని గుచ్చిమి, పెదబోగిలి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి, సోషల్ ఆడిట్‌ను అధికారులు పక్కాగా నిర్వహిస్తున్నారు. మండల స్థాయిలో జరిగిన తనిఖీల్లో తలెత్తిన అభియోగాల ప్రాప్తిగా గ్రామాల్లో ఆడిట్ నిర్వహిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు సంబంధించి, సామాజిక తనిఖీ(సోషల్ ఆడిట్)లు చేస్తున్నామని డీఆర్‌పీలు డి.సతీష్, కె.హరి తెలిపారు. నివేదికలను ఎస్‌ఆర్‌పీలకు సమర్పించడం జరుగుతుందన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

జియ్యమ్మవలస: మండలంలోని ఇటిక పంచాయతీలో బూత్ కమిటీ సభ్యులతో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మూడడ్ల గౌరీశంకరరావు ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. బూత్ కమిటీ సభ్యులు ప్రతీ ఇంటికి వెళ్లి జగనన్న అందించిన సంక్షేమ ఫలాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ లోలుగు నారాయణరావు, కమిటీ సభ్యులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



బాధితులకు చెక్కు అందజేస్తున్న విక్రాంత్, రాజశేఖరం, తదితరులు

పాలకొండ: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పాలవలస రాజశేఖరం శనివారం అందజేశారు. పట్టణంలోని 17వ వార్డుకు చెందిన పైల హర్షితకు రూ. 2 లక్షల చెక్కు అందించారు. ఈమె భర్త ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందింది. అలాగే భర్తను కోల్పోయిన మేట్ని కల్పనకు కూడా రూ. 4 లక్షల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ దుప్పాడ పాపినాయకుడు, కిల్లారి మోహన్, తుమ్మగంట శంకరరావు, ముడిల సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా హిందీ ప్రచారసభ పరీక్షలు



హిందీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

కురుపాం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ప్రచార సభ (హైద్రాబాద్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందీ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. విశారద, భూషణ్ పరీక్షలకు 56 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఐదుగురు గైర్హాజరైనట్లు కేంద్రం వ్యవస్థాపకులు సంతోష్‌కుమార్ పండా తెలిపారు. మొత్తం 51 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు సూపరింటెండెంట్‌గా జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం తోట శంకరరావు, డిపార్ట్‌మెంటల్ అధికారిగా ఎస్.సత్యనారాయణ వ్యవహరించారు.

ఘనంగా నమామి సాయి శత రుద్రీయం

గరుగుబిల్లి: మండలంలోని రావివలసలో సత్యసా యి సేవా సమితి ఆధ్వర్యంలో నమామి సాయి శత రుద్రీయంను శనివారం ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రుద్రీయ యజ్ఞంలో వంద మందికిపైగా రుత్వికు లు, సుమారు వెయ్యి మందికి పైగా సాయి భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షుడు పి.నేతాజీనాయుడు మాట్లాడుతూ.. భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రపంచ శాంతి, లోక కల్యాణార్థం కొతా రు సాయి శ్రీహరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సత్యసాయి సేవా సంస్థలు శత రుద్రీ యం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యజ్ఞాలు చేయడం వల్ల ప్రజలకు సుఖశాంతులు కలుగుతాయన్నా రు. కార్యక్రమంలో భాగంగా నగర సంకీర్తన, భజన లు, గోపూజలు, మొక్కలు నాటడం, శివునికి పంచా మృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చెరకు సాగుపై రైతుల ఆసక్తి



పొలాల్లోని బోదెలలో నాటిన చెరకు ముక్కలు



సాగు కోసం చెరకు గెడను పుచ్చులుగా కొడుతున్న రైతులు

- సీతానగరం మండలంలో జోరుగా చెరకు సాగు
- ప్రభుత్వ ప్రోత్సాహంతో పంట వేసేందుకు సిద్ధమైన అన్నదాతలు

సీతానగరం: చెరకు సాగుపై రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. మండలంలోని పెదంకలాం, గుచ్చిమి గ్రామాల్లోని రైతులు చెరకు పంట వేసే పనులకు సమాయత్తమయ్యారు. ఇప్పటికే చినభోగిలి గ్రామ పొలాల్లో చెరకు పుచ్చులు(ముక్కలు/విత్తనాలు) సిద్ధం చేశారు. గత నాలుగేళ్లుగా చెరకు సాగు వైపు విముఖత చూపిన అన్నదాతలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో మళ్లీ సాగుకు సిద్ధమవుతుండడం శుభపరిణామం. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని రైతుల వాణిజ్య పంటల్లో ప్రముఖమైనదిగా చెరకు పంట ఉండడం విశేషం. పార్వతీపురం డివిజన్‌లోని 14 మండలాల రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా సీతానగరం, బొబ్బిలి మండలాల్లో చక్కెర కర్మాగారాలు ఉండేవి. ఆయా కర్మాగారాల అనుసంధానంగా లచ్చయ్యపేట(సీతానగరం మండలం) వద్ద ఒక సీజన్‌కు 6 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ సామర్థ్యం కలిగిన కర్మాగారాన్ని నిర్వహించేవారు. ఈ కర్మాగారం పరిధిలో రైతులు 10 వేల ఎకరాల్లో మొక్క, మరో 15 వేల ఎకరాల్లో మమ్మిచెరకు పంటగా వేసి, కర్మాగారానికి సరఫరా చేయడం కొన్ని దశాబ్దాలుగా సాగింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం సుగర్ పాలసీని నిర్వీర్యం చేసి, ఎరువులు, క్రిమిసంహారక మందులు ధరలు విపరీతంగా పెంచడంతో వాటిని కొనుగోలు చేసుకునే శక్తి లేక రైతులు చెరకు సాగు చేయడం క్రమక్రమంగా తగ్గించేశారు. 2015-16 నుంచి నేటి వరకు చెరకు క్రషింగ్ అంతంతమాత్రంగానే జరిగింది. ప్రతిఏటా లచ్చయ్యపేట దగ్గరున్న ఎన్‌సీఎస్ చక్కెర కర్మాగారం యాజమాన్యం రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.24 కోట్ల వరకు బకాయిపడిన పరిస్థితి నెలకొంది. అంతవరకు అప్పులు చేసి, పంట పండించిన రైతుకు కర్మాగారం యాజమాన్యం సక్రమంగా బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో అన్నదాత చిక్కుకున్నాడు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతులకు అండగా నిలబడింది. ప్రతిపక్ష నేత హోదాలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇక్కడి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 8 నెలల వ్యవధిలోనే రైతులకు, కార్మిక ఉద్యోగులకు బిల్లులు చెల్లించడానికి చర్యలు చేపట్టారు. ఆ తర్వాత రైతులు మళ్లీ చెరకు సాగు వైపు పయనించారు. ప్రస్తుతం ఎక్కడికక్కడ చెరకు పంట వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సహిస్తుండడం చాలా ఆనందంగా ఉందని అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కొత్తగా సాగు చేస్తున్నాను..

ప్రస్తుతం 2.5 ఎకరాల్లో కొత్తగా చెరకు సాగు చేస్తున్నాను. కర్మాగారం అధికారుల సూచనలు, సలహాలు, ప్రభుత్వం తోడ్పాటుతో పంట సాగు సాఫీగా చేస్తున్నాను. ఇప్పుడిప్పుడే మళ్లీ మా ప్రాంతంలోని రైతులు చెరకు సాగు వైపు అడుగులు వేయడం శుభపరిణామం.

ఆర్.అప్పలనాయుడు, రైతు, గుచ్చిమి.

మండలంలో 450 ఎకరాల్లో సాగు..

సీతానగరం మండలంలో మొత్తం 450 ఎకరాల్లో చెరకు సాగు జరుగుతున్నట్లు అంచనా. పెదంకలాం, గుచ్చిమి గ్రామాల్లోని రైతులు అధికంగా పంటను సాగు చేస్తున్నారు. ఆయా ప్రాంతాలను చూసి, ఇతర ప్రాంతాల రైతులు కూడా సాగుకు ముందుకు వస్తున్నారు.

-ఎస్.అవినాష్, ఏవో, సీతానగరం.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



పాచిపెంటలో కవాతు చేస్తున్న పోలీసులు

పాచిపెంట: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండల కేంద్రంలో ఎస్‌ఐ నారాయణ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుంచి ప్రత్యేక భద్రతా బలగాలతో ప్రధాన వీధుల మీదుగా బీసీ కాలనీ వరకు నడిచివెళ్లారు. ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అందరూ బాధ్యతగా నడుచుకోవాలని వారు ప్రజలను కోరారు.

స్టాపర్‌ల వితరణ



పోలీసులకు స్టాపర్ అందజేస్తున్న వైద్యుడు వివేక్

పార్వతీపురం: ట్రాఫిక్ నియంత్రణకు ఉపకరించే ఐదు స్టాపర్‌లను జయశ్రీ ఆస్పత్రి యాజమాన్యం శనివారం వితరణ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత ట్రాఫిక్ సమస్య పెరిగిన నేపథ్యంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ మేరకు స్టాపర్‌లను అందించినట్లు వైద్యులు వివేక్ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు తమవంతు సహకారం అందిస్తుండడం చాలా ఆనందంగా ఉందని పార్వతీపురం టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారావు అన్నారు. ఈ స్టాపర్‌లను ప్రమాదాలకు ఆస్కారం ఉండే చోట ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సంతోషి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ప్రభుత్వం 'మక్కువ'



సరికొత్త రూపుదిద్దుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

మక్కువ మండలంలో అభివృద్ధి చర్యలపై ప్రభుత్వం ప్రత్యేక మక్కువ కనబరిచిందనడానికి ఈ ఫొటోలే నిలువెత్తు నిదర్శనం. రూ.35 లక్షల వ్యయంతో సచివాలయం భవనం-1, మరో రూ.42 లక్షల నిధులతో సచివాలయం భవనం-2, రూ.22 లక్షలతో రైతు భరోసా కేంద్రం భవనం నిర్మించడంతో పాటు రూ.1.45 లక్షలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరో రూ.1.25 లక్షలతో ప్రభుత్వాస్పత్రిని అభివృద్ధి చేసింది. ఇప్పటికే రైతు భరోసా కేంద్రం, సచివాలయాలను ప్రారంభించగా, ఈ నెల 10వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రారంభించనున్నారు. ప్రభుత్వాస్పత్రి పనులు కూడా దాదాపు 95 శాతం పూర్తి కావచ్చాయి. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పనితీరుపై అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. – మక్కువ.



కొత్తగా నిర్మించిన మక్కువ సచివాలయం-1 భవనం



ప్రారంభానికి సిద్ధంగా ఆస్పత్రి భవనం



రూ.22 లక్షలతో చేపట్టిన రైతు భరోసా కేంద్రం నిర్మాణం

ప్రకృతి పంటలతో ఆరోగ్యం

కురుపాం:

మండలంలోని బియ్యాలవలస పంచాయతీ దురుబిలి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంపై శనివారం సర్వే చేపట్టారు. ఈ గ్రామంలో పంటలన్నీ ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్నారు. పంట దిగుబడులు, రైతుల ఆర్థి క పరిస్థితి ఎంతవరకు మెరుగుపడిందని, ప్రకృతి పంటలను ఆహారంగా తీసుకుంటున్న కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు, తదితర అంశాలపై ప్రకృతి వ్యవసాయం జిల్లా డీపీఎం పి.షణ్ముఖరాజు ఆరా తీశారు. ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు తరఫున హెల్త్ అండ్ న్యూట్రిషన్ సర్వేలో భాగంగా కిడ్నీ, లివర్, హెచ్‌బీ, బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా మలేరియా నివారణ అధికారి

సీతానగరం: గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఎంవో(జిల్లా మలేరియా నివారణ అధికారి) టి.జగన్మోహనరావు సూచించారు. మండలంలోని పెదంకలాం, సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు బలిజిపేట మండలంలోని పి.చాకరాపల్లి వెల్‌నెస్ సెంటర్‌లో గర్భిణులకు శనివారం ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు తప్పనిసరిగా చేయించుకోవాల్సిన ఆరోగ్య పరీక్షలను విధిగా చేయించుకోవాలని తెలిపారు. గర్భిణులకు నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీల వివరాలను మాతా శిశుసంరక్షణ కార్డుల్లో పొందుపరచాలన్నారు.

గర్భిణుల్లో రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులంతా పీహెచ్‌సీలో వైద్య తనిఖీలు చేయించుకుని, వైద్యుల సలహాలు, సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. అనంతరం వైద్యురాలు పావని మాట్లాడుతూ ప్రతినెలా గర్భిణులకు ఆరోగ్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు రాధాకాంత్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు ఆరోగ్య సూచనలిస్తున్న జిల్లా మలేరియా నివారణ అధికారి జగన్మోహనరావు

బలిజిపేట: గర్భిణుల ఆరోగ్యమే లక్ష్యంగా వైద్యసేవలందించాలని జిల్లా మలేరియా నివారణ అధికారి(డీఎంవో) టి.జగన్మోహనరావు సూచించారు. శనివారం మండలంలోని అరసాడ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో గర్భిణులకు నిర్వహించిన ఆరోగ్య తనిఖీలను పరిశీలించిన ఆయన గర్భిణుల వైద్యతనిఖీలు, వారి ఆరోగ్య వివరాలను మాతా శిశుసంరక్షణ కార్డులో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. కొత్తగా ఎవరిలోనైనా ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే హైరిస్క్ గర్భిణులుగా పరిగణించి, ఆరోగ్య పర్యవేక్షణ చేయాలన్నారు. గర్భిణుల ఆరోగ్య సమస్యలు గుర్తించే విధానాలను సిబ్బంది తెలిపారు. ప్రిజం 10 ఉద్దేశ్యం వివరిస్తూనే చేపట్టాల్సిన కార్యాచరణపై సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి పావని తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల ఏర్పాటు

కురుపాం: మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో శనివారం బెంచీలను ఏర్పాటు చేశారు. యువత, వృద్ధులు, ప్రయాణికుల సౌకర్యార్థం వాటిని ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ గార్ల సుజాత, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పంచాయతీ పరిధిలో 40 వరకు బెంచీలను ఏర్పాటు చేసిన ట్లు చెప్పారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మంతినివలస వద్ద రహదారి పక్కన ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీ

ప్రశాంతంగా ఓటు చేయాలి

- సీఐ చంద్రమౌళి



వీరఘట్టం ప్రధాన రహదారిలో కవాతు చేస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

వీరఘట్టం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు వేయాలని సీఐ చంద్రమౌళి అన్నారు. ఈ మేరకు ఎస్సై ఎం.గోవింద్, స్థానిక పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో మండల కేంద్రంలో శనివారం కవాతు నిర్వహించారు. పొల్ల రోడ్డు, రెల్లివీధి, బీసీ కాలనీల్లో పర్యటించారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీ నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

జియ్యమ్మవలస: ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘతం కలగకుండా, ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునేలా అధికారు లు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా పాలకొండ డీఎస్పీ జీవీ కృష్ణారా వు, చినమేరంగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.మంగరాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శనివారం కవాతు నిర్వహించారు. చినమేరంగి జంక్షన్ నుంచి పెదమేరంగి జంక్షన్ వరకు సుమారు 95 మంది కేంద్ర బలగాలు, సివిల్ పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభా లకు లొంగకుండా తమకు నచ్చిన అభ్యర్థులను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరా రు. కార్యక్రమంలో చినమేరంగి, జియ్యమ్మవలస, గరుగుబిల్లి ఎస్‌ఐలు చిన్నంనాయుడు, హనీష్, అమ్మన్నరావులు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

సచివాలయ వ్యవస్థ.. నూతన అధ్యాయం

- ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్
- సచివాలయ, ఆర్‌బీకే భవనాలు ప్రారంభం

వీరఘట్టం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాల ద్వారా పల్లెల్లో ప్రజాపాలన తీసుకువచ్చారని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. మండలంలోని చిదిమి, కంబర, నడిమికెల్ల గ్రామాల్లో నూతన సచివాలయ భవనాలు, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్‌క్లినిక్ భవనాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఓ నూతన అధ్యాయమని కొనియాడారు. బాపూజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సచివాలయ వ్యవస్థతో నెరవేరిందని చెప్పారు. సుమారు 750 పౌరసేవలు సచివాలయాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమపథకాలు అందుతున్నాయన్నారు.

పొత్తులను ప్రజలు నమ్మడం లేదు....

టీడీపీ ఓటమి భయంతోనే దారిన పోయే వారందితో పొత్తులు పెట్టుకుంటోందని ఎమ్మెల్సీ విక్రాంత్ అన్నారు. ఈ పొత్తులను వచ్చే ఎన్నికల్లో ప్రజలు చిత్తుచేస్తారని జోష్యం చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్నాయన్నారు. పేదోడు గెలవాలంటే టీడీపీ-జనసేన కూటమిని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు జంపు కన్నతల్లి, పీఏసీఎస్ అధ్యక్షుడు కర్రి గోవిందరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి లీలాప్రసాదరావు, సర్పంచ్‌లు దమలపాటి ఉమామహేశ్వరరావు, సాంట్యాన లక్ష్మి, డోకల సుజాత, నీలం సత్యంనాయుడు, భోగి మణి, వైశ్యరాజు గోవిందరాజు, గాడి సత్యం, గంట వెంకటరమణ, ఆబోతుల సంగంనాయుడు, డోకల శ్రీను, తెర్లి దాలినాయుడు, గుంట్రెడ్డి గౌరీశంకరరావు, దత్తి వెంకటరమణ, సాంట్యాన సింహాచలం, మెరుగుల చంద్రమౌళి, రంభ శ్రీను, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



చిదిమిలో నూతన సచివాలయ భవన శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్సీ విక్రాంత్, తదితరులు

నేడు మన్యం బంద్

సీతంపేట: జీఓ నంబర్ 3కు చట్టబద్ధత కల్పిస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని కోరుతూ ఆదివారం మన్యం బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు ఏజెన్సీ యువజన సంఘ నాయకుడు లక్ష్మణరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీ నిరుద్యోగ యువతకు ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని పేర్కొన్నారు. డిమాండ్ల సాధనకు చేపడుతున్న బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.